Andhra Jyothi Dt 27/06/11



మెట్రో రూట్లలో

## చెట్ల ట్రాన్స్‌లొకేషన్

- మూడు కారిడార్లలో వెయ్యి చెట్ల గుర్తింపు
- రూ. 1.5 కోట్ల వ్యయం

6

# మెట్రో రూట్లలో చెట్ల ట్రాన్స్‌లొకేషన్

**• మూడు కారిడార్లలో వెయ్యి గుర్తింపు**

**• టెండర్లు పిలిచిన హెచ్ఎంఆర్ • త్వరలో పనులు ప్రారంభం**

హైదరాబాద్, జూన్ 26 (ఆన్‌లైన్ సిటీబ్యూరో): ప్రతిపాదిత మెట్రో రైలు కారిడార్లలో పనులు చేపట్టడానికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి వాటిని వేరే చోట నాటడానికి (ట్రాన్స్ లొకేషన్) హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్) రంగం సిద్ధం చేసింది. అటవీశాఖ అనుమతితో చెట్ల తరలింపుకు భారీ కసరత్తు చేసింది. ఇప్పటికే ఈ మేరకు పిలిచిన టెండర్లకు స్పందించిన ఐదు ఏజెన్సీలు చెట్ల ట్రాన్స్‌లొకేషన్ చేయడానికి ఆసక్తి చూపించినట్లు హెచ్ఎంఆర్ ఒక ప్రకటనలో పేర్కొంది.

అఫ్‌రీడా, గ్రీన్ మార్నింగ్ హార్టికల్చర్ సర్వీసెస్, గ్లాడ్ ఫాం హార్టికల్చర్ కన్సల్టెన్సీ, హర్ట్స్ కన్సల్టెంట్‌లతో పాటు సీహెచ్ విజయేందర్ రెడ్డి ఏజెన్సీలు చెట్లను తరలించడానికి ముందుకు వచ్చాయి. చెట్ల ఎత్తు, పరిమాణాన్ని పరిగణలోకి తీసుకుని చెట్టుకు రూ. 5850, రూ.15,345, రూ.25000 వరకూ ఏజెన్సీలకు చెల్లించనున్నారు.

### కోటిన్నర వ్యయం

మెట్రో కారిడార్లు మియాపూర్-ఎల్‌బీనగర్, నాగోల్-శిల్పారామం, జేబీఎ-ఫలక్‌నుమాలలో ట్రాన్స్‌లొకేషన్ చేయాల్సిన చెట్లను హెచ్ఎంఆర్ అధికారులు గుర్తించారు. ఇవి సుమారు వెయ్యి వరకూ ఉన్నట్లు అంచనా. వీటిని తొలగించి మరొక ప్రాంతంలో నాటడానికి కనీసం రూ.1.5 కోట్లు వరకూ ఖర్చవుతుందని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి తెలిపారు. ఒక వైపు చెట్లు తొలగిస్తూనే మరొక వైపు భారీ ఎత్తున మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు మెట్రో వర్గాలు తెలిపాయి. 10వేల మొక్కలను నాటుతూనే డిపో భూముల్లో భారీ ఎత్తున గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నారు. మెట్రో స్టేషన్ల పరిసరాలు, పార్కింగ్ లాట్లలోనూ మొక్కలు ఉండేలా చర్యలు చేపట్టనున్నారు.